
ప్రభాత సూర్యుడు
తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME :102 EDITOR:CHERUKU UPENDAR, DATE : WEDNESDAY 16 AUGUST 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 102 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : బుధవారం 16 ఆగస్టు 2023 పేజీలు : 4 వెల : 5/-

## ఇక సూర్యుడి దగ్గరకు ఇస్రో



నెల్లూరు- ప్రభాత సూర్యుడు

భారత్ మొట్టమొదటిసారి సూర్యుడిపై పరిశోధన చేసే ఉద్దేశంతో చేస్తున్న ప్రయోగం 'ఆదిత్య ఎల్-1' కు ప్రయ త్నాలు వేగంగా జరుగుతున్నాయి. ఆదిత్య ఎల్-1 శాటిలైట్ ఇప్పటికే తయారు కాగా, అది బెంగళూరులోని ఉడుపి రామ చంద్రరావు శాటిలైట్ సెంటర్ నుంచి శ్రీహరికోటలోని

మిగతా 4 లో...

### వందేళ్ల కోసం..

## మరో 5 ఏళ్లు

### ఎర్రకోట నుంచి ప్రధాని నరేంద్రమోడీ



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

యావత్ దేశం 77వ స్వాతంత్ర్య దినోత్సవాలను జరుపుకొంటోంది. దేశం మొత్తం త్రివర్ణ పతాకాలు రెపరెపలాడుతోంది. నేషన్ ఫస్ట్- ఆల్వేస్ ఫస్ట్.. అనే థీమ్‌తో ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవాన్ని వైభవంగా జరుపుకోనున్నారు దేశ ప్రజలందరూ. జాతీయ సమగ్రత, దేశాభివృద్ధికి సంకేతంగా ఈ థీమ్‌ను రూపొందించింది ప్రభుత్వం. పంద్రాగస్టు వేడుకల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ రాజధానిలోని ఎర్రకోటపై మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేశారు. జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. జనాభా, అతిపెద్ద ప్రజాస్వామ్యం, వైవిధ్యం.. అనే

మిగతా 3లో...

### తెలంగాణ పునర్నిర్మాణం

## ఓ పవిత్ర యజ్ఞం



- 75 ఏళ్లలో ఆశించిన లక్ష్యాలు, చేరాల్సిన గమ్యాలు చేరలేదు
- పంట కాలువలు.. పచ్చని చేన్లతో కళకళలాడుతున్న తెలంగాణ
- పంటలు దెబ్బతిన్న రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు
- గోల్కొండ కోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ముఖ్యమంత్రి కేసీఆర్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి కేసీఆర్ భారత స్వాతంత్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బ్రిటిష్ బానిస బంధాలను ఛేదించి, దేశ విముక్తిని సాధించేందుకు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన స్వాతంత్ర్య సమరయోధులకు ఈ సందర్భంగా ఘన నివాళు లర్పిస్తున్నానని కేసీఆర్ పేర్కొన్నారు. గోల్కొండ కోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం ప్రజలను ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు.గత ఏడాది భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ప్రారంభ వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకున్నామని కేసీఆర్ తెలిపారు. ఇప్పుడు వజ్రోత్సవాల సమాపన ఘట్టాన్ని కూడా అంతే ఘనంగా నిర్వహించుకుంటున్నాం. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరి హృదయంలో దేశాభిమానం పెంపొందించే విధంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలను

మిగతా 2 లో...

### భద్రాచలం నుంచి

## బీజేపీ క్యాంపెయిన్



ఖమ్మం- ప్రభాత సూర్యుడు

ఎన్నికల సమరభేరి మోగించడానికి కాషాయ పార్టీ రెడీ అవుతోంది. ఈ నెల 27న ఖమ్మం జిల్లాలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటించబోతున్నారు. భద్రాద్రి రాముడి సన్నిధి నుంచి సమరశంఖం పూరించాలని కమలనాథులు భావిస్తున్నారు.

మిగతా 2లో...

## జగనన్న వదిలిన బాణమా..

## టీ కాంగ్రెస్ ధనస్సా.. షర్మిలకు దారేది



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో "బాణం"గా ముద్ర వేసుకున్న షర్మిల.. ఎప్పటికీ బాణంగానే మిగిలి పోతారా? లేక ఇకనైనా షర్మిల 'ధనుస్సుగా మారుతారా?' అనేది ఇప్పుడు ఆమె వేయబోయే అడుగులే నిర్ణయిస్తాయి.తనకు తాను 'జగనన్న వదిలిన బాణం' అని ప్రకటిం చుకున్న వైఎస్.షర్మిల... పాదయాత్ర చేసి కష్టకాలంలో వైఎస్సార్సీపీని ఒడ్డున పడేశారు. ఆ తర్వాత జగ నన్నతో విడిపోయినప్పుడు కొంతమంది ఆమెను వదిలేసిన బాణమని ఎద్దేవా చేశారు. తెలంగాణ కోడ లినని చెప్పుకుంటూ తెలంగాణలో వైఎస్సార్‌టీపీ పెట్టినప్పుడు కేసీఆర్ బాణమని ప్రచారం జరిగింది. తెలంగాణ వ్యాప్తంగా పాద యాత్ర చేస్తూ బీఆర్‌ఎస్‌ని విమర్శించినప్పుడు... బీజేపీ వదిలిన బాణమన్నారు. ఇప్పుడు ఆ బాణం కాంగ్రెస్ అమ్ములపొదిలో చేరబోతున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో "బాణం"గా ముద్ర వేసుకున్న షర్మిల... ఎప్పటికీ బాణంగానే మిగిలిపోతారా? లేక ఇకనైనా షర్మిల 'ధనుస్సుగా మారుతారా?' అనేది ఇప్పుడు ఆమె వేయబోయే అడుగులే నిర్ణయిస్తాయి.తెలుగు ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్న దివంగత నేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి బతికున్నంతకాలం షర్మిల రాజకీయాలకు దూరంగా ఉన్నారు. తండ్రి మరణానంతరం రాజకీయాల్లోకి ప్రవేశించారు. కాంగ్రెస్‌ని వీడిన తన సోదరుడు వై.ఎస్.జగన్ రాజకీయ ఎదుగుదలకు అండగా నిలిచారు. ధైర్యంగా ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పాదయాత్ర చేసి పార్టీ నిర్మాణంలో తోడ్పడ్డారు. అయితే, 2019లో జగన్ ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయనతో షర్మిలకు విభేదాలు మొదలయ్యాయి. దీంతో ఆమె ఒంటరిగా రాజకీయాల్లో ఎదగాలని నిర్ణయిం చుకున్నారు. ఇందుకు ఏపీలో జగన్‌కి వ్యతిరేకంగా కాకుండా మరో తెలుగు రాష్ట్రమైన తెలంగాణను ఎంచుకున్నారు. తెలుగు రాష్ట్రాలలో తండ్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డికి ఉన్న ఇమేజ్ తెలంగాణలోనూ సాయపడుతుందని భావించి, 2021లో వైఎస్సార్ జయంతి రోజునే కొత్తపార్టీ స్థాపించారు.త్యాగాలకు అడ్వాన్స్ గ్యారెంటీలు ఉండవంటారు. ఈ రెండేళ్ల కాలంలో తెలంగాణలో ప్రతిపక్షాలుగా ఉన్న కాంగ్రెస్, బీజేపీల కంటే కూడా కేసీఆర్ ని షర్మిలే ఎక్కువ టార్గెట్ చేశారు. ఎండనకా, వాననకా వేలకిలోమీటర్ల పాదయాత్రలు చేశారు. తెలంగాణలో ఉన్న ప్రతి సమస్య గురించి మాట్లాడారు. పదేపదే తాను తెలంగాణ కోడలినని చెప్పుకున్నారు. అయినా, ఆమెను తెలంగాణ ప్రజలు ఎన్నడూ తమ మనిషిగా స్వీకరించలేదు. ఈ పరిణామాలను లోతుగా పరిశీలిస్తే... తమకు మొదటి నుండి పట్టున్న ఏపీని కాదని తెలంగాణను ఎంచుకోవడమే షర్మిల చేసిన వ్యూహాత్మక తప్పిదమని తెలుస్తుంది. తన రాజకీయ గమ్యం దారి తప్పిందని ఆలస్యంగానైనా గుర్తించిన

మిగతా 3లో...

### 19న మైనార్టీలకు

## లక్ష సాయం



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ముస్లిం మైనార్టీలకు అందించే రూ.లక్ష ఆర్థికసాయం చెక్కుల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని హోంమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆగస్టు 16న కాకుండా ఆగస్టు 19న నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ సర్కార్ అర్హులైన ముస్లిం మైనార్టీలకు వంద సబ్సిడీ పథకం కింద లక్ష రూపాయలను అందజేయనుందని హోంమంత్రి మహమూద్ అలీ తెలిపారు. చెక్కుల పంపిణీకి అన్ని ఏర్పాట్లు

మిగతా 2లో...

### స్వాతంత్ర్య వేడుకలకు

## ఖర్గే దూరం



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

ఎర్రకోటలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత అయిన మల్లికార్జన ఖర్గే గైర్హాజరయ్యారు. ఎర్రకోటలోని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఖర్గే హాజరు కాకపోవడానికి కారణాలను కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించపోయినప్పటికీ.. ఆరోగ్యం బాగా లేక తాను హాజరు కాలేదని ఖర్గే తన ట్విట్టర్ ఖాతాలో పోస్టు చేశారు. ఎర్ర కోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలకు

మిగతా 2లో...

### ఆ పార్టీలన్నీ

## బీఆర్‌ఎస్‌లోనే..!



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

కాంగ్రెస్ కు ఓటు వేసిన బీఆర్ ఎస్ కి వేసినట్టే అని, ఈ రెండు పార్టీ లకి ఓటు వేస్తే మజ్లిస్ కు వేసినట్టేనని.. స్టీరింగ్ మజ్లిస్ పార్టీ చేతిలోనే ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్య సమర యోధుల ఆకాంక్షలకు అనుగుణంగా మోడీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.
రజాకార్లు, నిజాం

మిగతా 4లో...

## భద్రాచలం నుంచి
# బీజేపీ క్యాంపెయిన్

(మొదటిపేజీ తరువాయి)
బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ధీటుగాగెలుపు గుర్రాలను బరిలో దించాలని కాషాయ సేన సన్నద్ధమవుతోంది. తెలంగాణలో ఎన్నికల వేడి రాజుకుంది. పోటీ చేయడానికి అభ్యర్థులను అన్ని రాజకీయ పక్షాలు సిద్ధం చేసుకుంటున్నాయి. అమావాస్య పూర్తి కాగానే గులాబీ బాస్? అభ్యర్థుల జాబితా విడుదల చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ కమిటీ భేటీ అయ్యింది. పోటాపోటీగా అభ్యర్థుల జాబితా విడుదలకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. మేము సైతం ఎన్నికల అభ్యర్థుల జాబితాకు సై అంటున్నారు కమలనాథులు. ఈ నెల 27న ఖమ్మం జిల్లాలో అమిత్ షా పర్యటించబోతున్నారు. భద్రాద్రి రాముడి సన్నిధి నుంచి ఎన్నికల సమర శంఖం పూరించాలని నిర్ణయించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి ధీటుగా అభ్యర్థుల జాబితా ప్రకటనలో వెనకడుగు వేయవద్దని బీజేపీ నాయకత్వం భావిస్తోంది. ఇప్పటికే అమిత్ షా టీంలు తెలంగాణలో రహస్య సర్వేలు చేస్తున్నాయి. ఒక్కరే పోటీ ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థుల ప్రకటించాలని భావిస్తున్నారు. తొలిజాబితాలో కనీసం 35 మంది అభ్యర్థులకు సీట్లను కన్ఫర్మ్ చేసే దిశగా కమలం పార్టీ నేతలు కసరత్తు చేస్తున్నారు. హిందుత్వ ఎజెండాతోనే ముందుకు వెళున్న కమలం పార్టీ.. రాముడి సన్నిధి నుంచే ప్రచార పర్వాన్ని ప్రారంభించడానికి సన్నాహాలు చేసుకుంటుంది. తెలంగాణ బీజేపీ నేతలను సమన్వయంతో పనిచేసుకోవాలని పార్టీ హైకమాండ్ నుంచి కఠినమైన ఆదేశాలిచ్చింది. పార్టీ నుంచి ఎవరూ బయటకు వెళ్లకుండా చూసుకోవాలని.. కొత్త వారి జాయినింగ్స్ పై దృష్టిపెట్టాలని పార్టీ నేతలకు హైకమాండ్ దిశానిర్ధేశం చేసింది. రాష్ట్ర పార్టీకి అవసరమైన వనరులను సమకూర్చడానికి సిద్దంగా ఉన్నట్లు కేంద్ర నాయకత్వం స్పష్టమైన హామీ ఇచ్చింది. ఈ మేరకు కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ? పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా హైదరాబాద్‌లోనే మకాం వేసి సర్ధుబాటు చర్యలు ప్రారంభించారు. ఎవరికి ఎక్కడా హామీ ఇవ్వాలో? అక్కడ ఇస్తూ లో ప్రోఫైల్ లో కిషన్ రెడ్డి పావులు కదుపు తున్నారు. ఇతర పార్టీలో ఉన్న అసంతృప్త నేతలను కాకుండా? గెలుపు గుర్రాలనే పట్టాలని కమలం నేతలు భావిస్తున్నారు. బలహీనమైన క్యాడర్ ఉన్న నేపథ్యంలో బలమైన అభ్యర్థులు ఉంటేనే విజయం సాధ్యమవుతుందని లెక్కలు వేస్తున్నారు. మొత్తానికి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియపై కమల నాథుల కసరత్తులు ఏ మేరకు వర్కవుట్ అవుతారయనేది చూడాలి.

**కనిపించని రాజ్ గోపాల్ రెడ్డి**

కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి బీజేపీలో చేరిన రాజగోపాల్ రెడ్డి మునుగోడు ఉప ఎన్నిక తర్వాత పెద్దగా కనిపించడం లేదు. బీజేపీ సంస్థాగత మార్పుల్లో భాగంగా అందరి నాయకులతో పాటు రాజగోపాల్ రెడ్డికి కూడా కీలక పదవి లభించింది. మిగిలిన వారితో పోల్చుకుంటే ఆయనకు జాతీయ స్థాయి పదవి లభించింది. అయినా రాజగోపాల్ రెడ్డి ఎందుకు సైలెంట్ అయ్యారనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. బీజేపీ పార్టీపై అలిగి దూరంగా ఉంటున్నారా లేక మరేదైన రీజన్ ఉందా అనే ప్రశ్నలు అందరిని వెంటాడు తున్నాయి. అయితే తెలంగాణలో ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. పొలిటికల్ లీడర్స్ యాక్టీవ్ అవు తున్నారు. తెలంగాణ బీజేపీలో కీలక నేత కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి మాత్రం మౌనంగా ఉంటున్నారు. కాషాయ పార్టీలో ఆయన సైలెన్స్‌పై చర్చ సాగుతోంది. గత కొంత కాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. గత నెల 21న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న సందర్భంలో చివరిసారిగా రాజగోపాల్ రెడ్డి పార్టీ ప్రోగ్రాంలో పార్టిసిపేట్ చేశారు. ఆ తర్వాత పార్టీ రాష్ట్ర కార్యాలయానికి కూడా రాలేదు. రాజగోపాల్ రెడ్డి ఫార్మ్ హౌస్ కు ఇటీవల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెళ్లి కలిసి వచ్చారు. పార్టీపై అలిగిన రాజగోపాల్ రెడ్డిని కిషన్ రెడ్డి సముదాయించి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఆయన వ్యూహమేంటీ ? అన్నదానిపై పార్టీలో చర్చ మాత్రం సాగుతోంది. మునుగోడు ఉప ఉన్నికలో రాజగోపాల్ రెడ్డి అధికార పార్టీకి గట్టిపోటీ ఇచ్చారు. పదివేల ఓట్లతో పరాజయం పాలైనా.. బీజేపీ అక్కడ ఓటు బ్యాంకును పెంచు కోగల్గింది. ఈ కారణంగానే వచ్చే ఎన్నికల్లో మును గోడులో పాగా వేస్తామని కమలనాథులు లెక్కలు వేస్తున్నారు. అక్కడ బీజేపీ నేత రాజగోపాల్ రెడ్డి యాక్టీవ్‌గా లేకపోవడంపై పార్టీ నేతల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. తెరవెనక వేరే ఇంకేమైనా ప్లాన్ చేస్తున్నారా? బీజేపీలో ఆయన ఎలాంటి రోల్ ప్లే చేయబోతున్నారు? ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాజగోపాల్‌రెడ్డి స్కెచ్ ఎలా ఉంటుందనే దానిపై సస్పెన్స్ నెలకొంది.

## మూడవ ఆర్థిక శక్తిగా ఎదుగుతున్నాం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

అంబర్ పేట లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. డి.డి.కాలనీ లో బిజెపి నాయకులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను బిజెపి జాతీయ నాయకులు మధ్యప్రదేశ్ ఇంచార్జ మురళీధర్ రావు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. అనంతరం మురళీధర్ రావు మాట్లాడుతూ ఎందరో త్యాగధనులు తమ ప్రాణాలను త్యాగం వలన మనము స్వేచ్ఛ స్వతంత్రాలను అనుభవిస్తున్నామని గుర్తు చేశారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మన దేశం ఆర్థికంగా బలంగా దూసుకెళ్తుంది... ఈరోజు ప్రపంచంలో ఒక ఐదవ ఆర్థిక మహాశక్తిగా మనం స్థిరపడ్డాం అదే కాదు రాబోయే కొద్ది సంవత్సరాల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చెప్పినట్టుగా మూడవ ఆర్థిక శక్తిగా కూడా మనం ఎదుగుతామని అన్నారు.

### తెలంగాణ పునర్నిర్మాణం
# ఒక పవిత్ర యజ్ఞం

(మొదటిపేజీ తరువాయి)
నిర్వహిస్తున్నది. రాష్ట్ర ప్రజలందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాను అని కేసీఆర్ కోరారు. 75 ఏండ్ల స్వతంత్ర భారతం సాధించిన ప్రగతి గణనీయమైనదే అయినా, ఆశించిన లక్ష్యాలను, చేరవల్సిన గమ్యాలను మాత్రం ఇంకా చేరలేదనే చెప్పాలి అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రకృతి ప్రసాదించిన వనరులు, కష్టించి పనిచేసే ప్రజలు ఉన్నప్పటికీ పాలకుల అసమర్థత, భావదారిద్ర్యం ఫలితంగా వనరుల సద్వినియోగం జరగడంలేదు. అన్నీఉండి కూడా ప్రజలు అకారణంగా అవస్థలు అనుభవిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, బలహీనవర్గాల జీవితాల్లో అలుముకొన్న పేదరికం ఇప్పటికీ తొలగిపోలేదు. వనరులను సంపూర్ణంగా వినియోగించుకొని ప్రగతి ఫలాలు అన్నివర్గాల అభ్యున్నతికి సమానంగా ఉపయోగపడిన నాడే సాధించుకున్న స్వాతంత్ర్యానికి సార్థకత అని సవినయంగా మనవి చేస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

దేశ స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో అహింసాయుతంగా, శాంతియుత పంథాలో మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం అని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. గోల్కొండ కోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి సీఎం కేసీఆర్ ప్రసంగించారు.

సమైక్య పాలనలో తెలంగాణలోని అన్నిరంగాలూ విధ్వంసమైపోయాయని కేసీఆర్ పేర్కొన్నారు. నాటి తెలంగాణ నాయకత్వం సమైక్య నాయకులకు కొమ్ముకాస్తూ చేవచచ్చి చేష్టలుడిగి ప్రవర్తించడం వల్లనే తెలంగాణ తీవ్రమైన వివక్షకు, దోపిడీకి గురైంది. తెలంగాణ ప్రజలందరూ ఒక్కతాటిపై నిలిచి చేసిన సుదీర్ఘ ప్రజాఉద్యమం ఫలితంగా స్వరాష్ట్ర స్వప్నం సాకారమైందని తెలిపారు.

పది సంవత్సరాల కిందటి తెలంగాణ సంక్షుభిత జీవనచిత్రాన్ని తలుచుకుంటే ఇప్పటికీ గుండెలు పిండేసినట్లయి దు:ఖం తన్నుకొస్తది అని కేసీఆర్ అన్నారు. ఎటుచూసినా పడావుపడ్డ పొలాలు, పూడుకపోయి తుమ్మలు మొలిచిన చెరువులు, ఎండిపోయి దుబ్బతేలిన వాగులు, అడుగంటిన భూగర్భ జలాలు, ఎండిపోయిన బావులు, పాతాళం లోతుకు పోయినా సుక్క నీరు కానరాని బోర్లు, ఎడతెగని కరెంటు కోతలు, అర్ధరాత్రి మోటరు పెట్టబోయి కరంటు షాక్‌కో, పాము కాటుకో బలైపోయిన రైతన్నల జీవితాలు, అప్పుల ఊబిలో చిక్కి ఆశలు సైతం అడుగంటి ఆఖరుకు ఆత్మహత్యలే శరణ్యమైన అన్నదాతలు, బతుకుమీద ఆశ చచ్చి ఉరి పెట్టుకుంటున్న చేనేత కార్మికులు, యువకులంతా వలసెల్లిపోతే ముసలివాళ్లే మిగిలిన పల్లెలు, ఇండ్లకు తాళాలు పడి గడ్డి మొలుస్తున్న గోడలు, మొరం తేలిన వాకిళ్లు, ఎటుచూసినా ఆకలిచావులు, హాహాకారాలు, గంజి కేంద్రాలతో ఆదుకోవాల్సిన గడ్డు పరిస్థితులు ఉండే అని కేసీఆర్ పేర్కొన్నారు. ఇటువంటి అగమ్య గోచర పరిస్థితుల నడుమ అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ పునర్నిర్మాణాన్ని ఒక పవిత్రయజ్ఞంగా నిర్వహించిందని సీఎం తెలిపారు. నిజాయితీతో, నిబద్ధతతో, నిరంతర మేధోమధనంతో అవిశ్రాంతంగా శ్రమించింది. విధ్వంసమైపోయిన తెలంగాణను విజయవంతంగా వికాసపథం వైపు నడిపించిందని కేసీఆర్ స్పష్టం చేశారు.

**తెలంగాణ ఆచరిస్తుంది ? దేశం అనుసరిస్తుంది**

ప్రజల అవసరాలు, ఆకాంక్షలు ఎరిగిన ప్రభుత్వం కనుక, దానికి అనుగుణంగా అన్నిరంగాలనూ ప్రక్షాళన చేసిందని కేసీఆర్ తెలిపారు. అనతి కాలంలోనే తిరుగులేని ఫలితాలను సాధించింది. అనేక రంగాలలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టింది. దార్శనిక దృక్పథంతో, పారదర్శక విధానాలతో, అభివృద్ధిలో, సంక్షేమంలో కొత్త పుంతలు తొక్కింది. "తెలంగాణ ఆచరిస్తుంది ? దేశం అనుసరిస్తుంది" అనే దశకు చేరుకొని దశాబ్ది ముంగిట సగర్వంగా నిలిచింది అని కేసీఆర్ పేర్కొన్నారు.

**పంట కాల్వలతో, పచ్చని చేన్లతో కళకళలాడుతున్న తెలంగాణ**

నేడు తెలంగాణ జీవన దృశ్యాన్ని చూస్తే.. నిరంతర విద్యుత్ ప్రసారంతో వెలుగులు వెదజల్లుతున్నది అని కేసీఆర్ తెలిపారు. పంట కాల్వలతో, పచ్చని చేన్లతో కళకళలాడుతున్నది. మండే ఎండలలో సైతం చెరువులు మత్తడి దుంకుతున్నయి. వాగులు, వంకలు, వాటిపై నిర్మించిన చెక్ డ్యాములు నీటి గలగలలతో తొణికిసలాడుతున్నాయి. తరలివస్తున్న కాళేశ్వర జలధారలతో గోదావరి సతత జీవధారయై తెలంగాణ భూములను తడుపుతున్నది. ఒకనాడు చుక్క నీటికోసం అలమటించిన తెలంగాణ ఇపుడు ఇరవైకి పైగా రిజర్వాయర్లతో పూర్ణకలశం వలె తొణికిసలాడుతున్నది. మూడు కోట్ల టన్నుల వరిధాన్యం దిగుబడితో నేడు తెలంగాణ దేశానికి అన్నంపెట్టే అన్నపూర్ణగా విలసిల్లుతున్నది. సంక్షేమంలో, అభివృద్ధిలో సువర్ణాధ్యాయాన్ని లిఖిస్తున్నది. దశాబ్దకాలంలో తెలంగాణ సాధించిన అపూర్వ ప్రగతిని చూసి యావద్దేశం సంభ్రమాశ్చర్యాలకు లోనవుతున్నది. ఈ అద్భుతమైన పురోగమనం ఇదే రీతిన కొనసాగే విధంగా తెలంగాణ ప్రజలు తమ సంపూర్ణమైన ఆశీర్వాద బలాన్ని ఇదే రీతిన అందించాలని హృదయ పూర్వకంగా మనవి చేస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

తలసరి ఆదాయం, తలసరి విద్యుత్ వినియోగంలో నంబర్ 1 ప్రపంచంలో ఎక్కడైనా ఒక దేశం గానీ, ఒక రాష్ట్రం గానీ సాధించిన ప్రగతికి ప్రమాణంగా చూసే ప్రబల సూచికలు.. తలసరి ఆదాయం, తలసరి విద్యుత్ వినియోగం అని కేసీఆర్ చెప్పారు. ఈ రెండింటిలోనూ తెలంగాణ దేశంలో నంబర్ 1 స్థానంలో నిలిచింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పటిష్టమైన క్రమశిక్షణతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసింది. సంపద పెంచింది. ప్రజలకు పంచింది. దేశంలో స్థిరపడిన పెద్ద రాష్ట్రాలను అధిగమించి నూతన రాష్ట్రం తెలంగాణ రూ. 3 లక్షల 12 వేల 398 తలసరి ఆదాయంతో అగ్రస్థానంలో నిలిచింది. అదేవిధంగా తలసరి విద్యుత్తు వినియోగంలో జాతీయ సగటు అయిన 1,255 యూనిట్లను అధిగమించింది. దేశ సగటు కంటే 70 శాతం అత్యధికంగా 2,126 యూనిట్ల సగటు వినియోగంతో తలసరి విద్యుత్తు వినియోగంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచింది అని కేసీఆర్ తెలిపారు.

**వెలుగు జిలుగుల తెలంగాణ**

విద్యుత్తు రంగంలో తెలంగాణది స్ఫూర్తిదాయకమైన విజయగాథ అని కేసీఆర్ పేర్కొన్నారు. అనతికాలంలోనే అన్నిరంగాలకూ 24 గంటలపాటు, వ్యవసాయానికి ఉచితంగా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింది. విద్యుత్తు రంగంలో వచ్చిన విప్లవాత్మకమైన అభివృద్ధి అన్నిరంగాలనూ ప్రభావితం చేసింది. రాష్ట్రం ప్రగతిపథంలో పయనించేందుకు నిరంతర విద్యుత్తు చోదకశక్తిగా పనిచేసింది అని కేసీఆర్ తెలిపారు.

**నేటి నుంచే హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ..**

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లోని నిరుపేదలకు సీఎం కేసీఆర్ తీపి కబురు అందించారు. నేటి నుంచే హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లను అందజేస్తున్నదని కేసీఆర్ గోల్కొండ కోట వేదికగా ప్రకటించారు. గోల్కొండ కోటపై జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ప్రజలను ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. గతంలో పేదలకు ప్రభుత్వం ఇచ్చిన నివాసం చాలీచాలని ఒకే ఒక్క ఇరుకుగది అని కేసీఆర్ పేర్కొన్నారు. అందుకు భిన్నంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా రెండు పడక గదులతో ఇండ్లు నిర్మించి ఉచితంగా అందిస్తున్నది. దీన్ని ఒక నిర్విరామ ప్రక్రియగా ప్రభుత్వం కొనసాగిస్తున్నదని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో నిర్మాణం పూర్తిచేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న 1 లక్ష డబుల్ బెడ్రూం ఇళ్లను ప్రభుత్వం నేటినుంచే అర్హులైన పేదలకు అందజేస్తున్నది. సొంతంగా స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని నిరుపేదల కోసం ప్రభుత్వం గృహలక్ష్మి అనే పథకాన్ని అమలు చేస్తున్నది. ఈ పథకం కింద లబ్ధిదారులకు గృహ నిర్మాణానికి మూడు దశల్లో మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నది. ముందుగా, ప్రతీ నియోజకవర్గంలో 3 వేలమందికి ఈ ప్రయోజనం చేకూరుస్తున్నది. ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి గృహలక్ష్మి పథకంలో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించింది అని కేసీఆర్ తెలిపారు.

భారీ వర్షాల నేపథ్యంలో వరదల్లో చిక్కుకున్న ప్రజలను రక్షించడానికి, ఆయా ప్రదేశాలకు సుశిక్షితులైన సిబ్బందినీ, పడవలనూ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను, భారత వైమానిక దళానికి చెందిన హెలికాప్టర్లను వినియోగించింది అని కేసీఆర్ తెలిపారు. బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించింది. సహాయ శిబిరాలు ఏర్పాటుచేసి ఆదుకున్నది. తక్షణ సహాయ చర్యల కోసం ప్రభుత్వం రూ. 500 కోట్లు విడుదల చేసింది. ఊహించనిరీతిలో కుంభవృష్టి కురిసి, వరదలు సంభవించినా, ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకొని ప్రాణ నష్టాన్ని, ఆస్తినష్టాన్నిచాలావరకు నివారించగలిగిందని సీఎం స్పష్టం చేశారు. అతివృష్టి కారణంగా మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటుందని కేసీఆర్ హామీ ఇచ్చారు. దెబ్బతిన్న ఇళ్ళకు గృహలక్ష్మి పథకం కింద ప్రభుత్వం సాయం అందిస్తుంది. వరదలలో కోతకు గురైన పొలాల సంఖ్యను అంచనా వేయడం జరుగుతున్నది. జూన్, జూలై మాసాల్లో వర్షపాతంలో కలిగిన లోటును ఈ భారీ వర్షాలు భర్తీ చేశాయి. రాష్ట్రంలోని అన్ని జలాశయాలూ నిండుకుండలుగా మారాయి. ఈసారి వరిసాగు రికార్డు స్థాయిలో 64 లక్షల 54 వేల ఎకరాలకు పెరుగుతుందని అంచనా వేస్తున్నాం. పంటలు దెబ్బతిన్న రైతులు మళ్లీ విత్తనాలు వేసుకొనేందుకు వీలుగా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుతున్నాం. ఈ సందర్భంగా బాధితులకు ప్రభుత్వం అన్నివేళలా బాసటగా నిలుస్తుందని తెలియజేస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

## స్వాతంత్ర్య వేడుకలకు
# ఖర్గే దూరం

(మొదటిపేజీ తరువాయి)
ఖర్గే హాజరు కాకపోవడంతో.. ఆయన కోసం వేసిన కుర్చీ ఖాళీగా కనిపించింది. ప్రధాని మోదీ ప్రసంగానికి ఆయన హాజరు కాకపోయినప్పటికీ ఖర్గే తన ఎక్స్ అకౌంట్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఓ వీడియో సందేశాన్ని పోస్టు చేశారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై జెండా ఎగురవేసిన తర్వాత ప్రధాని మోడీ జాతిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి అతిథులు అందరూ వచ్చినప్పటికీ.. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే హాజరుకాలేదు. దీంతో ఆయన కోసం కేటాయించిన కుర్చీ ఖాళీగా కనిపించింది. ఎక్స్ లో ఓ వీడియో మెసేజ్ చేసిన ఖర్గే.. ట్విట్టర్ వేదికగా దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. "మీ అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు, అభినందనలు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం మన దేశానికి ఆత్మ. దేశం ఐక్యత, సమగ్రత కోసం, ప్రేమ, సోదరభావం కోసం, సామరస్యం కోసం ప్రజాస్వామ్యం, రాజ్యాంగం స్వేచ్ఛను మేము సమర్థిస్తామని మేము ఈ ప్రమాణం చేస్తున్నామని ఖర్గే పేర్కొన్నారు. గత ప్రధానులు దేశాన్ని తీర్చిదిద్దన వైనాన్ని తమ ప్రసంగాల్లో వెల్లడించారని గుర్తు చేశారు. ఆరోగ్యం సరిగా లేని కారణంగా స్వాతంత్ర్య వేడుకలకు హాజరుకాలేదని చెప్పిన ఖర్గే.. తన మెసేజ్‌లో గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, మౌలానా ఆజాద్, రాజేంద్ర ప్రసాద్, సరోజిని నాయుడు, అంబేద్కర్ లకు నివాళి అర్పించారు. భారత తొలి ప్రధాని నెహ్రూతో పాటు ఇందిరా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి, రాజీవ్ గాంధీ, పీవీ నర్సింహారావు, మన్మోహన్ సింగ్, అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన మేలు గురించి వివరించారు. ప్రతి ప్రధాని దేశ ప్రగతి కోసం ఎంతో కొంత సహకరించారని, కానీ ఈ రోజుల్లో కొందరు మాత్రం గత కొన్నేళ్లలోనే దేశం ప్రగతి సాధించినట్లు చెబుతున్నారని విమర్శించారు. ప్రతిపక్షాల గొంతును నొక్కేందుకు కొత్త విధానాలను వాడుతున్నారని.. సీబీఐ, ఈడీ, ఐటీతో దాడులు చేయిస్తున్నారని, ఎన్నికల సంఘాన్ని బలహీనపరిచారని, విపక్ష గొంతులను నొక్కుతున్నారని, వాళ్ల మైక్‌లను లాగేసి సస్పెండ్ చేస్తున్నారని ఖర్గే మండిపడ్డారు.

## 19న మైనార్టీలకు
# లక్ష సాయం

(మొదటిపేజీ తరువాయి)
పూర్తి చేశామని, కానీ బ్యాంకులకు సెలవులు ఉండడంతో నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో రూ.లక్ష చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఆగస్టు 16న కాకుండా ఆగస్టు 19న నిర్వహించనున్నామని తెలియజేశారు. హైదరాబాద్ పరిధిలోని మొత్తం పదిహేను అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఎన్నికైన 3,600 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చెక్కులను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. కాగా జిల్లాల్లో మొదటి దశలో ఎంపికైన దాదాపు పది వేల మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చెక్కులను పంపిణీ చేస్తారని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో చెక్కుల పంపిణీ జరగనుందని హోంమంత్రి మహమూద్ అలీ తెలిపారు. హోంమంత్రి మాట్లాడుతూ ..తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్నదన్నారు. తెలంగాణలోని మైనార్టీలు, ముఖ్యంగా ముస్లింల సంక్షేమం కోసం ఎంతో కృషి జరుగుతుందన్నారు. 100% సబ్సిడీతో ఈ పథకం కింద లబ్ధిదారులు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. మహబూబ్ నగర్ నివాసి, మైనారిటీ జూనియర్ కళాశాల విద్యార్థి మహ్మద్ అస్రార్ ఇంటర్మీడియట్‌లో జాతీయ స్థాయిలో ఏఎంఈలో 158వ ర్యాంక్‌ను పొందారని, కానీ ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడంతో పైలట్ కోర్సులో ప్రవేశించడం అసాధ్యమైందన్నారు. తన వినతి మేరకు సీఎం కేసీఆర్ మహమ్మద్ అస్రార్ పైలట్ కావడానికి 35 లక్షల రూపాయలను విడుదల చేయాలని మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. సాల్వి ఫాతిమా పైలట్ విద్యను అభ్యసించేందుకు తెలంగాణ ప్రభుత్వం 30 లక్షల రూపాయల సాయం చేసిందని హోంమంత్రి మహమూద్ అలీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో మైనార్టీలు, ముఖ్యంగా ముస్లింల అభివృద్ధికి పాటు పడలేదని హోంమంత్రి దుయ్యబట్టారు. 48 ఏళ్ల కాంగ్రెస్ పాలన కన్నా తొమ్మిదన్నరేళ్ల బీఆర్ఎస్ పాలన మిన్న అన్నారు . ఈ తొమ్మిదిన్నరేళ్లలో తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల కోసం నాలుగు రెట్లు ఎక్కువ నిధులు వెచ్చించిందని, త్వరలో ముస్లింల పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక సబ్సిడీ పథకాన్ని ప్రారంభిస్తామని హోంమంత్రి వివరించారు. తెలంగాణలో 3800 కిలో మీటర్లు పాదయాత్ర చేసినందుకు గాను వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకున్నారు. 3800 కిలో మీటర్లు పాదయాత్ర చేసిన మొదటి మహిళగా వైయస్ షర్మిల గారు రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు వైయస్ షర్మిల ని కలిసి అభినందించి అవార్డును ప్రదానం చేశారు.

## సంపాదకీయం

# పేదరిక నిర్మూలనే మన కర్తవ్యం

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యమైన ఇండియా వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయి.. గత పదేళ్లలో ఇండియా ఎంతో అభివృద్ధి సాధించిందని? దేశం కోసం వేలాది మంది బలిదానం ఫలితమే ఇవాళ మనం అనుభవిస్తున్న ప్రజాస్వామ్యమని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చెప్పారు. ప్రస్తుతం శాటిలైట్ రంగంలో ముందంజలో ఉన్న ఇండియా .. రానున్న కాలంలో సైన్స్ అండ్ టెక్నాలజీని శాసిస్తుందన్నారు. వ్యవసాయంలో సైతం దేశం ఇటీవలి కాలంలో చాలా అభివృద్ధి చెందిందని..సాంకేతికతను అందిపుచ్చుకుని వ్యవసాయంలో అన్నదాతలు రాణిస్తున్నారని తెలిపారు. బారతదేశ డెమోగ్రఫీ, డెమోక్రసీ, బయో డైవర్సిటీలు దేశానికి బలమని మోడీ చెప్పారు. గత పదేళ్లుగా దేశంలో ఏర్పడిన సుస్థిర ప్రభుత్వం దేశాన్ని ముందుకు నడిపిస్తోందన్నారు. గతంలో అవినీతి కారణంగా దేశం చాలా నష్టపోయిందన్నారు. దేశంలో అత్యధికంగా ఉన్న మహిళా శక్తి, యువతతో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని మోడీ ఆకాంక్షించారు. కరోనా మహమ్మారి ఎన్నో పాఠాలు నేర్పిందని..ఆ సంక్షోభం నుంచి అత్యంత త్వరగా కోలుకోవడం ద్వారా ప్రపంచదేశాలకు ఇండియా ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రస్తుతం స్టార్టప్ రంగంలో దేశం మూడవ స్థానంలో ఉండటం విశేషమన్నారు. గత పదేళ్లలో ఎన్నో సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో అందరికీ న్యాయం చేస్తున్నామన్నారు. కొన్నిసార్లు చరిత్రలో చిన్న చిన్న సంఘటనలు దీర్ఘకాలిక పరిణామాలకు దారితీస్తాయని అన్నారు. అన్నింటినీ సునిశితంగా పరిశీలించి చర్యలు తీసుకుంటే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. ప్రపంచంలోని ఏ శక్తికీ ఇండియా భయపడదని, తలవంచదని మోడీ స్పష్టం చేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన ఇండియా త్వరలో మూడవ ఆర్ధిక శక్తిగా ఎదుగుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశాన్ని పట్టిపీడిస్తున్న అవినీతి, వారసతక్వం, బుజ్జగింపు రాజకీయాల్ని నిర్మూలించాలని మోడీ పిలుపునిచ్చారు. టెక్నాలజీ సహాయంతో అవినీతిని అరికట్టే ప్రయత్నం వేగంగా సాగుతోందన్నారు. 75 ఏళ్లలో గొప్ప అభివృద్ధిని సాధించామని..ఇది రెట్టింపు కావాలని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. 2014 నుంచి ఇప్పటి వరకు ఎన్నో భారీ ప్రకటనలు చేశారు. ఆయుష్మాన్ భారత్ నుంచి 5జీ మొబైల్ వరకు స్వాతంత్ర్యం వచ్చిన రోజున పెద్ద పెద్ద ప్రకటనలు చేశారు. ప్రధానమంత్రి ఈ పెద్ద పథకాల నుంచి సామాన్య ప్రజలు ఎక్కువ ప్రయోజనం పొందారు.మనం ద్రవ్యోల్బణాన్ని కూడా దిగుమతి చేసుకోవాల్సి రావడం దురదృష్టకరమని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచం ద్రవ్యోల్బణంతో పోరాడుతున్న చోట, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో విజయం సాధించాము. ప్రపంచంతో పోలిస్తే ఈరోజు భారతదేశం అతి తక్కువ డేటాను పొందుతోంది. దీన్ని నియంత్రించేందుకు ఈ దిశగా మరిన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. టపై నుంచి ప్రధాని మోదీ మాట్లాడుతూ.. దేశంలోని యువతకు లభించినంత సౌలభ్యం మరెవరికీ దక్కడం లేదన్నారు. దాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయే కాలం సాంకేతిక పరిజ్ఞానంతో మరింత ప్రభావితమవుతుందని.. జనాభా, విస్తీర్ణం పరంగా కొన్ని నగరాలు, పట్టణాలు చిన్నవే కావచ్చని కానీ అక్కడ ప్రజల సామర్థ్యం దేనికీ తీసిపోదన్నారు. దేశంలో అవకాశాలకు కొదవలేదన్న మోదీ... ఎన్ని అవకాశాలు కావాలన్నా ఇవ్వగల సత్తా ఈ దేశానికి ఉందని అభిప్రాయపడ్డారు. ఎర్రకోటపై నుంచి ప్రధాని మోదీ మాట్లాడుతూ ఈసారి ప్రకృతి వైపరీత్యం దేశంలోని పలు ప్రాంతాల్లో ఊహించని సంక్షోభాన్ని సృష్టించిందన్నారు. దీన్ని ఎదుర్కొన్న ప్రజలకు ప్రధాని సానుభూతి తెలియజేశారు. ఆ సంక్షోభాల ప్రభావం లేకుండా రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వం కలిసి వేగవంతమైన అభివృద్ధి దిశగా సాగాలని ఆకాంక్షించారు. అలా సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎర్రకోటపై నుంచి ప్రధాని మోదీ మాట్లాడుతూ ఈసారి ప్రకృతి వైపరీత్యం దేశంలోని పలు ప్రాంతాల్లో ఊహించని సంక్షోభాన్ని సృష్టించిందన్నారు. దీన్ని ఎదుర్కొన్న ప్రజలకు ప్రధాని సానుభూతి తెలియజేశారు. ఆ సంక్షోభాల ప్రభావం లేకుండా రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వం కలిసి వేగవంతమైన అభివృద్ధి దిశగా సాగాలని ఆకాంక్షించారు. అలా సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయని ప్రధాని మోదీ అన్నారు. త్వరలోనే అక్కడ శాంతి నెలకొనే సూచనలు కనిపిస్తున్నాయన్నారు. మణిపూర్ ప్రజలకు దేశం అండగా ఉంది. ప్రజలు ఈ శాంతి సందేశాన్ని ముందుకు తీసుకెళ్లాలి. శాంతి ద్వారానే దేశం వృద్ధి చెందుతుంది. శాంతిని కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాయని, భవిష్యత్‌లో కూడా ఇలాగే కొనసాగుతాయన్నారు.వచ్చే నెలలో విశ్వకర్మ యోజనను ప్రారంభిస్తామని, ఈ పథకానికి 15 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని మోదీ చెప్పారు. గత ఐదేళ్లలో 13.5 కోట్ల కుటుంబాలు దారిద్ర్యరేఖ నుంచి బయటపడ్డాయని అన్నారు. తమ హయాంలో దేశంలోని మధ్యతరగతి ప్రజలకు కొత్త బలం వచ్చిందని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో దేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది.పేదలకు ఇళ్లు కట్టేందుకు గతంలో 90 వేల కోట్లు వెచ్చించామని, నేడు నాలుగు రెట్లు అధికంగా 4 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని ప్రధాని అన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రైతులకు 10 లక్షల కోట్ల రూపాయల యూరియా సబ్సిడీ ఇచ్చింది. కరోనా సంక్షోభంలో కూడా ప్రభుత్వం ఎవరినీ తలవంచనివ్వలేదని ప్రధాని మోదీ అన్నారు. దేశానికి కరోనా పెద్ద సవాల్‌గా మారిందన్నారు. మానవ సున్నితత్వం చాలా ముఖ్యమని కరోనా మనకు నేర్పింది. ప్రతి తరగతి ప్రజల అభివృద్ధికి, వారి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక మంత్రిత్వ శాఖలను ఏర్పాటు చేశామని మోదీ అన్నారు. దీంతో సమాజంలోని ప్రతి వర్గం ఒక్కటైంది. నేడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఐదో స్థానానికి చేరుకున్నాం. అవినీతిని ప్రభుత్వం అంతం చేసింది. గతంలో అవినీతి భూతం దేశాన్ని చుట్టుముట్టింది. లక్షల కోట్ల కుంభకోణాలు జరిగాయి. ఈ స్కాములు దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశాయని అన్నారు. ప్రతిఒక్కరికి దేశంలో సమాన హక్కులు, అధికారాలు ఉన్నాయని చెప్పారు. 1947 ఆగస్టు 15న మనమంతా కూడా పరాయి పాలన నుంచి విముక్తి పొంది మన విధిని మనమే రాసుకొనే స్వే?చ్ఛను పొందామని అన్నారు. దేశంలో జీడీపీ కూడా ప్రతి సంవత్సరం పెరుగుతోందన్నారు. అలాగే గ్రామీణ యువతకు ఉపాధి కల్పించడానికి ఎన్నో కార్యక్రమాలను సైతం చేపడుతున్నామని పేర్కొన్నారు. ఆదివాసీల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నామని..అలాగే మహిళలు తమ సత్తా చాటుతూ అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తున్నారని అన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అలాగే మహిళల సాధికార కోసం ప్రాధాన్యత ఇవ్వాలని దేశ ప్రజలని కోరుతున్నానని.. సోదరీమణులు ధైర్యంగా సవాళ్లను ఎదుర్కొని ముందుకు సాగాలని కోరుతున్నానని పేర్కొన్నారు. అలాగే దేశ ఆర్థిక అభివృద్ధితో పాటు మానవ వనరుల అభివృద్ధి, వివాద రహిత సమాజానికి కూడా అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. జాతీయ విద్యా విధానం గురించి కూజా ఆమె స్పందించారు. దేశంలోని విద్యావ్యవస్థలో మార్పు మొదలైందని అన్నారు. విద్యార్థులు, పలువురు విద్యావేత్తలతో చర్చించిన అనంతరం అభ్యాస ప్రక్రియ మరింత సరళంగా మారిపోయిందని తాను గ్రహించినట్లు పేర్కొన్నారు. ఈ నూతన జాతీయ విద్యా విధానం దేశంలో అనేక మార్పులకు, పరివర్తనకు దారితీస్తుందని వెల్లడించారు.

# వందేళ్ల కోసం.. మరో 5 ఏళ్లు

(మొదటిపేజీ తరువాయి)

ఈ మూడు అంశాలకు దేశ ప్రజల కలలను సాకారం చేసే శక్తి ఉందని మోదీ చెప్పారు. వచ్చే అయిదేళ్లూ మావే: మోదీ ధీమా..!! ఇది మోదీ ప్రభుత్వం అని, ఆత్మనిర్భర్ భారత్‌కు ప్రతీక అని మోదీ పేర్కొన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకోవడమే కాదు.. దాన్ని అనుకున్న సమయం కంటే ముందే ఛేదించడమూ తమకు తెలుసునని అన్నారు. అలసిపోయే, ఆగిపోయే, ఓడిపోయే భారత్ కాదు.. ఇప్పుడున్నది ఆత్మనిర్భర్ భారత్ అంటూ ప్రధాని భావోద్వేగంతో చెప్పుకొచ్చారు. విశ్వకర్మల కోసం ప్రధాని మోదీ కొత్త పథకాన్ని ప్రకటించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆదుకోవడానికి, ఆర్థికంగా బలోపేతం చేయడానికి, వారికి మెరుగైన జీవనాన్ని కల్పించడానికి, ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయి మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించడానికి దీన్ని ప్రారంభించబోతోన్నామని అన్నారు. 13,000 నుంచి 15,000 కోట్ల రూపాయలతో వచ్చే నెలలోనే ఈ పథకానికి శ్రీకారం చుట్టబోతోన్నామని ప్రధాని మోదీ చెప్పారు. సెప్టెంబర్ 17వ తేదీన విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని ఈ పథకాన్ని ప్రారంభించే అవకాశం ఉంది. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన వర్గాలకు ఆర్థిక సాధికారతను కల్పిస్తామని అన్నారు. వచ్చే ఏడాది ఆగస్టు 15వ తేదీన జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోనూ తానే ప్రసంగిస్తానంటూ మోదీ ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ జాతీయ పతాకాన్ని ఎగురవేస్తానని తేల్చి చెప్పారు. దేశం ఇంకా సుదీర్ఘ ప్రయాణాన్ని సాగించాల్సి ఉందని, ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగడానికి వచ్చే అయిదేళ్ల కాలం అత్యంత కీలకమని వ్యాఖ్యానించారు. 2014లో ఏర్పడిన తమ ప్రభుత్వ పనితీరును చూసి 2019లో దేశ ప్రజలను తనను మరోసారి ఆశీర్వదించారని, ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని గుర్తు చేశారు. వచ్చే అయిదేళ్లల్లో అద్భుత ప్రగతిని సాధించాల్సి ఉందని పేర్కొన్నారు. 2047 కలను సాకారం చేసుకోవడానికి వచ్చే అయిదేళ్లే అత్యంత కీలకమని, అవి బంగారు క్షణాలని మోదీ చెప్పారు. 2024 ఆగస్టు 15వ తేదీన ఇదే ఎర్రకోట నుంచి దేశ విజయాలు, అభివృద్ధిని మీ ముందు ఉంచుతానని అన్నారు.నాభా, అతిపెద్ద ప్రజాస్వామ్యం, వైవిధ్యం.. అనే ఈ మూడు అంశాలకు దేశ ప్రజల కలలను సాకారం చేసే శక్తి ఉందని మోదీ చెప్పారు. మనం తీసుకునే నిర్ణయాలు, చేసే చర్యలు.. వచ్చే 1000 సంవత్సరాల్లో దేశ బంగారు చరిత్రకు అంకురార్పణ చేస్తుందని, చరితార్థం చేస్తుందని మోదీ పేర్కొన్నారు. 2014లో తాము అధికారంలోకి వచ్చినప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్‌ది 10వ స్థానంలో ఉండేదని, ఇప్పుడు అయిదో స్థానానికి చేరుకున్నామని ప్రధాని మోదీ అన్నారు. తన ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు లక్షల కోట్ల రూపాయల కుంభకోణాలు జరిగాయంటూ ప్రతిపక్షాలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. దాని ఫలితంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ పదో స్థానానికి దిగజారిందంటూ ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నవ భారత నిర్మాణం జరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించాలనే చర్చ దేశంలో 25 సంవత్సరాలుగా సాగుతోందని, ఎవ్వరూ దాన్ని కార్యరూపంలోకి పెట్టలేకపోయారని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక గడువు కంటే ముందే కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించామని అన్నారు. ఇది మోదీ ప్రభుత్వం అని, ఆత్మనిర్భర్ భారత్‌కు ప్రతీక అని మోదీ పేర్కొన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకోవడమే కాదు.. దాన్ని అనుకున్న సమయం కంటే ముందే ఛేదించడమూ తమకు తెలుసునని అన్నారు. అలసిపోయే, ఆగిపోయే, ఓడిపోయే భారత్ కాదు.. ఇప్పుడున్నది ఆత్మనిర్భర్ భారత్ అంటూ ప్రధాని భావోద్వేగంతో చెప్పు కొచ్చారు.

### బంగారు చరిత్రకు అంకురార్పణ

మణిపూర్‌లో చెలరేగుతున్న హింసాత్మక పరిస్థితుల పట్ల స్పందించారు. దీనిపై మాట్లాడారు. మణిపూర్‌లో శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తోన్నట్లు చెప్పారు. యావత్ దేశం మణిపూర్ ప్రజలకు అండగా నిలుస్తుందని.. ఎర్రకోట వేదికగా భరోసా ఇచ్చారు. శాంతి ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తేల్చి చెప్పారు. మణిపూర్ సమస్యను పరిష్కరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తోన్నాయని వివరించారు. ఈ సారి ప్రకృతి వైపరీత్యాలు దేశాన్ని అల్లకల్లోలానికి గురి చేశాయని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని పలు ప్రాంతాల్లో ఊహకందని విధంగా సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ఈ కష్టకాలంలో బాధితులకు దేశ ప్రజలు అండగా ఉన్నారని తెలిపారు. ఆప్తులను కోల్పోయిన వారి కుటుంబాలకు మోదీ సానుభూతిని తెలియజేశారు.!జనాభా, అతిపెద్ద ప్రజాస్వామ్యం, వైవిధ్యం.. అనే ఈ మూడు అంశాలకు దేశ ప్రజల కలలను సాకారం చేసే శక్తి ఉందని మోదీ చెప్పారు. మనం తీసుకునే నిర్ణయాలు, చేసే చర్యలు.. వచ్చే 1000 సంవత్సరాల్లో దేశ బంగారు చరిత్రకు అంకురార్పణ చేస్తుందని, చరితార్థం చేస్తుందని మోదీ పేర్కొన్నారు.

### చేతి కళకారులకు గుడ్ న్యూస్

మరోవైపు స్వాతంత్ర దినోత్సవం రోజు సంప్రదాయ కార్మికులు, హస్తకళాకారులకు మోదీ గుడ్ న్యూస్ చెప్పారు. వారికోసం 'విశ్వకర్మ యోజన' పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. స్వర్ణకారులు, కమ్మరులు, రజకలు, క్షురకులు, తాపీమేస్త్రీల కోసం వచ్చే కొన్ని రోజుల్లో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు మోదీ వివరించారు. వీరిలో చాలావరకు ఓబీసీ కేటగిరీ కిందకు వస్తారని తెలిపారు మోదీ. తమ ప్రభుత్వం ప్రతిఒక్కరి సంక్షేమం కోసం ఆలోచిస్తోందన్న మోదీ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఈ పథకాన్ని సెప్టెంబరు 17న ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. వచ్చే ఐదేళ్లలో దేశంలో పేదరికాన్ని నిర్మూలించి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దేశాన్ని అగ్రగామిగా నిలుపుతామని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఇక వచ్చే స్వాతంత్ర్య దినోత్సవం రోజున దేశం సాధించిన విజయాలను ఎర్రకోట నుంచి వివరిస్తానని మోదీ తెలిపారు. అంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూడా గెలిచి తాము విజయకేతనం ఎగురవేస్తామని మోదీ చెప్పకనే చెప్పారు.

### 10వ సారి జెండా ఎగురేసిన మోడీ

దేనికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశ వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 10వ సారి ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. త్రివర్ణ పతాకం ఆవిష్కరణ కంటే ముందుగా రాజ్‌ఘాట్ వద్ద జాతీపిత మహాత్మాగాంధీకి ప్రధాని నివాళులర్పించారు. దేశం నలుమూలల నుంచి 1800 మందిని అతిథులుగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వానించారు. వారిలో 400 మంది సర్పంచ్‌లు ఉన్నారు. స్వాతంత్ర్య వేడుకలకు 10వేల మందితో నాలుగంచెల ప్రత్యేక భద్రతను ఏర్పాటు చేశారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆజాదీ కా అమృతోత్సవ వేడుకలు ముగియనున్నాయి. ఢిల్లీలోని ఎర్రకోటలో ప్రధాని మోడీ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ జెండా ఆవిష్కరణతో వరుసగా 10వసారి ఎర్రకోటపై మోడీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ ప్రజలందరికీ ప్రధాని మోడీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం మనదని.. దేశం కోసం ఎంతో మంది ప్రాణత్యాగం చేశారన్నారు. అమరవీరుల త్యాగఫలితమే స్వాతంత్ర్యం. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది ప్రాణత్యాగం చేశారని ప్రధాని మోడీ అన్నారు. ఎందరో త్యాగం ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. అమర వీరుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యమన్నారు. దేశంలో సుస్థిర ప్రభుత్వం ఉందని.. అదే దేశాన్ని ముందుకు నడిపిస్తుందని ప్రధాని మోడీ తెలిపారు. సుస్థిర ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. దేశంలో సుస్థిర, శక్తివంతమైన ప్రభుత్వం అవసరమని అన్నారు. తమ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం ఉంచారు కాబట్టే సంస్కరణలు తీసుకొచ్చామన్నారు.అవినీతి రాక్షసి దేశాలన్ని వెనక్కి తీసుకెళ్లిందన్నారు. అవినీతి భూతం దేశాన్ని చాలా ఏళ్ళు పీడించిందని మోడీ గుర్తు చేశారు. సైన్యానికి వన్ ర్యాంక్, వన్ పెన్షన్ కోసం రూ. 70వేల కోట్లను ఖర్చు చేశామన్నారు. ఈ నెలలోనే విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభించనున్నామని ప్రధాని ఎర్రకోట నుంచి ప్రకటించారు. ప్రపంచంలోనే అతి తక్కువ ధరకు ఇంటర్నెట్‌ను అందిస్తున్నామని మోడీ ప్రకటించారు. ఐదేళ్లల్లో పండున్నరకోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయటపడేశామన్నారు. న్యూ ఇండియా అన్‌స్టాపుబుల్‌గా మారిందన్నారు. భారత్‌ను ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తి దేశంగా తయారు చేయనున్నామని ప్రధాని తెలిపారు. ప్రపంచంలోనే ఎక్కువ మంది మహిళా పైలట్లు ఎక్కువ మంది ఉన్నారని తెలిపారు. ప్రపంచం మొత్తం ద్రవోల్బణంతో ఇబ్బందులు పడుతుందని..ఇండియాను ద్రవోల్బణం నుంచి బయటపడేశామన్నారు. నక్సల్ ప్రభావిత రాష్ట్రాల్లోనూ అభివృద్ధి సాధిస్తున్నాయని ప్రధాని మోడీ తెలిపారు.

# జగనన్న వదిలిన బాణమా.. టీ కాంగ్రెస్ ధనస్సా.. షర్మిలకు దారేదీ

(మొదటిపేజీ తరువాయి)

షర్మిల తమ కుటుంబానికి మొదటి నుండి బాసటగా నిలిచిన కాంగ్రెస్ గూటికి చేరాలనుకున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇదే జరిగితే అది ఒక తెలివైన ఎత్తుగడే అవుతుంది."అనువుగాని చోట అధికుల మనరాదు" అన్నట్టుగా షర్మిల కాంగ్రెస్ లో చేరడం తెలివైన ఎత్తుగడే అయినా... తెలంగాణలో పనిచేయడానికి కాంగ్రెస్‌లో చేరితే మాత్రం మరోసారి 'బాణం' గురి తప్పుతుంది. తెలంగాణలో క్షేత్రస్థాయి పరిస్థితులను, ప్రజల మూడ్, పలు సర్వేల నివేదికలను బట్టి చూస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. కాబట్టి, ఈ సమయంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తే ఆమె పరిస్థితి గుంపులో గోవిందలాగే తయారవుతుంది తప్ప, "ధనస్సు" గా మారే అవకాశాలే లేవు. పైగా, 2018లో చంద్రబాబుతో పొత్తుపెట్టుకోవడంతో ఓటమిపాలైన కాంగ్రెస్‌కి, షర్మిల చేరిక నుంచి కూడా ఇలాంటి పరిస్థితే ఎదురయ్యే ప్రమాదం ఉంది. తెలంగాణ ఉద్యమ సమయంలో 'జై సమైక్యాంధ్ర' అన్న షర్మిల, ఇప్పుడు 'జై తెలంగాణ' అంటే ప్రజలు స్వీకరిస్తారనుకుంటే, పప్పులో కాలేసినట్లే!2009 ఎన్నికల్లో డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డిని రాయలసీమలోని పులివెందుల నియోజకవర్గానితో పాటు ఆంధ్రాలో, తెలంగాణలో పోటీ చేయమని కొంతమంది సహచరులు ఆయనకు సూచించారు. కానీ, వైఎస్సార్ ఆసక్తి చూపలేదు. పైగా వైఎస్సార్ తన ఇంటికి 'శ్రీబాగ్' పేరు పెట్టుకున్నారంటానే ఆయనలో ప్రాంతీయ అభిమానం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. తెలుగునాట గట్టిపట్టున్న మహానాయకుడే సొంతూరిని వదిలిపెట్టలేదు. ఆయనకు భిన్నంగా సొంత రాష్ట్రం వదిలిపెట్టి, తన రాజకీయాలకు తెలంగాణను వేదికగా ఎంచుకోవడం ఒక సాహసోపేత నిర్ణయం! జగన్ జైల్లో ఉన్నప్పుడు ఆయనను 'రాయలసీమ ముద్దుబిడ్డ' అంటూ పొగిడిన షర్మిల, ఇప్పుడు తాను తెలంగాణ కోడలినని ఎంత చెప్పినా... ప్రజలు పట్టించుకోలేదు. రాష్ట్ర విభజన సమయంలో అప్పటి సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి తాను హైదరాబాద్‌లోనే పెరిగాను, చదివానని ఎంత చెప్పుకున్నా తెలంగాణ ప్రజలు ఆయన్ను దూరమే పెట్టారని గుర్తించాలి.రాజకీయాల్లో బలాలు, బలహీనతలపై ఎవరికైనా ఒక అంచనా ఉండాలి. గతను భవాలను పరిగణలోకి తీసుకుని ఎత్తుగడలు రూపొందించాలి. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీ రెండు రాష్ట్రాలలో ఆధిపత్యం చెలాయించిన దాఖలాలు లేవు. యూపీ నుండి విడిపోయిన ఉత్తరాఖండ్‌లో ఎస్పీ, బీఎస్పీ బీహార్ నుండి విడిపోయిన జార్ఖండ్‌లో ఆర్జేడీ, జేడీ (యూ), మహారాష్ట్ర నుండి విడిపోయిన గుజరాత్‌లో శివసేన, ఎన్సీపీ, పంజాబ్ నుండి విడిపోయిన హర్యానాలో అకాలీదళ్ వంటి పార్టీలు నామమాత్రంగానే మిగిలాయని చరిత్ర చెప్తున్నది. తెలుగు రాష్ట్రాల రాజకీయాలను పరిశీలిస్తే తెలంగాణ సరిహద్దులో ఉన్న ఏపీలోని జగ్గయపేట, నందిగామ, కర్నూలు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పోటీ చేసి గెలవగలదా..? ప్రస్తుతం తెలంగాణలో టీడీపీ, వైఎస్సార్‌సీపీ పార్టీలకు ఉనికే లేదు. ఇలాంటి విషయాలు లోతుగా అధ్యయనం చేయకుండానే షర్మిలా తెలంగాణలో పార్టీ పెట్టారు. సంవత్సరం తిరగ్గానే రాజశేఖరరెడ్డి సతీమణి వై.ఎస్.విజయమ్మ, తన కూతురు షర్మిలకు తోడుగా ఉండడానికి కుమారుడు జగన్ నేతృత్వంలోని వైఎస్ఆర్‌సీపీ గౌరవ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు.కుటుంబంలో అభిప్రాయభేదాలు రావడం, కూతురు రాజకీయ మనుగడ కోసం ఆమె అనేక ఒత్తిళ్ల మధ్య ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రచారం జరిగింది. కుటుంబంలో ఎలాంటి సమస్యలు లేవని తెలంగాణలో షర్మిలకు తోడుగా ఉండడమే తన ముందున్న లక్ష్యమని ఆమె చెప్పినా ప్రజలకు నమ్మకం కలగలేదు. అన్నమీద కోపంతో తెలంగాణ రాజకీయాల్లోకి వచ్చారని, ఆమె చెబుతున్నట్లు 'రాజన్న రాజ్యం' స్థాపన అవసరం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కి ఉందనే అభిప్రాయం తెలంగాణ ప్రజల్లో ధృడంగా ఉంది.నాలుగు వేల కిలోమీటర్ల పాదయాత్ర, నిరసనలు, నిరాహార దీక్షలు, ధర్నాలు ఇలా అనేక కార్యక్రమాలతో ప్రజలకు కొంత చేరువైనా, బీఆర్ఎస్ నాయకులతో ఘర్షణ, వ్యక్తిగత దూషణలు వంటివి ఆమెకు మైనస్‌గా మారాయి. పాదయాత్ర సందర్భంగా జరిగిన ఘర్షణలపై షర్మిల రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించడంపై, ఏపీ ప్రభుత్వం ప్రతిపక్షాలపై చేస్తున్న దాడులకు ఆమె ఏమి సమాధానం చెప్తారని ఎదురు ప్రశ్నలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ ప్రశ్నల వెనక కూడా ఆమె ఏపీ మనిషి అన్న భావన తెలంగాణలో ఉండటమే కారణం. తెలంగాణ యాసతో, బతుకమ్మ ఆటలతో ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం చేసినా అవి కృత్రిమంగానే మిగిలాయి. తెలంగాణకు ఎన్నికలు సమీపిస్తున్న వేళ తన వైఫల్యాన్ని గుర్తించిన షర్మిల త్వరలో వైఎస్సార్టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేయడానికి సిద్దమవుతునట్టు ప్రచారం జరుగుతోంది. రాహుల్ ట్వీట్ చేసినప్పుడు, రాహుల్ తిరిగి ఎంపీగా బాధ్యతలు చేపట్టినప్పుడు అభినందిస్తూ షర్మిల పోస్టులు పెట్టడం, కర్ణాటక డిప్యూటీ సీఎం డి.కె.శివకుమార్ ని కలవడం వంటివి చూస్తుంటే, ఆమె కాంగ్రెస్‌కు దగ్గరవుతున్న సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్‌లో చేరితే రాజకీయ జీవితాన్ని మలుపు తిరగవచ్చు. కాంగ్రెస్‌వాదిగా పేరు తెచ్చుకున్న వైఎస్సార్ బిడ్డగా షర్మిల కాంగ్రెస్‌లో చేరితే ఉభయ రాష్ట్రాల్లోనూ ప్రత్యేక గుర్తింపు వస్తుంది.

# ఇక సూర్యుడి దగ్గరకు ఇస్రో

(మొదటిపేజీ తరువాయి)

సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రానికి తాజాగా చేరిందని ఇస్రో ప్రకటించింది. ఆదిత్య ఎల్ - 1 కు సంబంధించిన ఫోటోలను కూడా విడుదల చేశారు. ఆదిత్య ఎల్-1 శాటిలైట్ ను భూమి నుంచి 15 లక్షల కిలో మీటర్ల దూరంలో ఉన్న ఎల్ - 1 పాయింట్ చుట్టూ ఉన్న హాలో ఆర్బిట్‌లో ప్రవేశ పెట్టనున్నారు. ఇది అక్కడి నుంచి సూర్యుడిపై పరిశోధనలు చేయనుంది. అక్కడి నుంచి సోలార్ విషయాలు, స్పేస్ వెదర్ ను అక్కడి నుంచి రియల్ టైంలో అందించనుంది. సౌర తుపాన్ల సమయంలో జరిగే మార్పులపై పరిశోధనలు చేస్తుంది. ఫోటోస్పియర్, క్రోమోస్పియర్‌ను స్టడీ చేసేందుకు ఏడు పేలోడ్స్‌తో ఆ స్పేస్‌క్రాఫ్ట్ వెళ్తుంది. సూర్యుడి ఉపరితలాన్ని కూడా స్టడీ చేయనున్నారు. చంద్రయాన్-3కి చెందిన విక్రమ్ ల్యాండర్ చంద్రుడిపై దిగిన కొన్ని వారాల్లోనే ఈ పరీక్షను చేపట్టనున్నారు. ఆదిత్య ఎల్ - 1 శాటిలైట్ సుమారు 1,500 కిలోల బరువు ఉంటుంది. ఏపీలోని శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్వీ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపించనున్నారు. సెప్టెంబరులో మొదట్లో ఈ ప్రయోగం ఉండనుంది.ఆదిత్య ఎల్ - 1 మొత్తం ఏడు పేలోడ్లను కలిగి ఉంటుంది. ఇందులో ప్రధానమైంది విజిబుల్ ఎమిషన్ లైన్ కొరోనాగ్రాఫ్ ఎఇఒఅతో పాటు సోలార్ అల్ట్రావాయ్లెట్ ఇమేజింగ్ టెలిస్కోప్, ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పెర్మెంట్, ప్లాస్మా అనలైజర్ ప్యాకేజ్ ఫర్ ఆదిత్య, సోలార్ లో ఎనర్జీ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్, హై ఎనర్జీ ఎల్ - 1 ఆర్బిటింగ్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్, మ్యాగ్నటోమీటర్ పేలోడ్‌లను అమర్చనున్నారు. సూర్య గోళం నుంచి ప్రసరించే అత్యంత శక్తిమంతమైన కాంతి ప్రభావాన్ని నిరంతరం అధ్యయనం చేయడానికి వీలుగా ఈ పేలోడ్‌లను తయారు చేసి రూపొందించారు.ఈ పేలోడ్లు ఎలక్ట్రోమ్యాగ్నెటిక్, మ్యాగ్నెటిక్ ఫీల్డ్ డిటెక్టర్ల సాయంతో ఫొటోస్పియర్, క్రోమోస్పియర్, సూర్యుడి బయటి పొరలు, సౌర శక్తి కణాలు, సూర్యుడి అయస్కాంత క్షేత్రాన్ని పరిశీలిస్తాయి. ఆదిత్య-ఎల్1లోని నాలుగు పేలోడ్‌లు నేరుగా సూర్యుడిని పరిశీలించనున్నాయి. మిగిలిన మూడు పేలోడ్‌లు ఎల్ - 1 పాయింట్ వద్ద కణాలు, క్షేత్రాలకు సంబంధించి పరిశీలనలు చేయనున్నాయి.

# ఆ పార్టీలన్నీ బీఆర్ఎస్‌లోనే..!

(మొదటిపేజీ తరువాయి)

వ్యతిరేకంగా వేలాది మంది పోరాటం చేశారని అన్నారు. ఈ ప్రాంతం భారత దేశంలో విలీనం కావాలని పోరాటం చేశారని గుర్తు చేశారు. స్వాతంత్రం వచ్చి వంద యేళ్లు అయ్యే లోపు దేశంలో పేదరికం, నిరుద్యోగం,కుటుంబ పాలన, అవినీతి ఉండకూడదని, దేశం విశ్వగురువు కావాలన్నారు. ఏ లక్ష్యం కోసం నిజాంకు వ్యతిరేకంగా, తెలంగాణ కోసం పోరాటం చేశామో ఆ లక్ష్యం నెరవేరుతుంద ఆలోచించుకోవాలని తెలిపారు. 9 సంవత్సరాల జరిగిన దోపిడీ, అవినీతి, అప్రజా స్వామిక పాలన మళ్ళీ తెలంగాణ ప్రజల మీద పడకుండా చూడాలని, ఆదమరచి ఉండకూడదన్నారు. కల్వకుంట్ల కుటుంబం మళ్ళీ అధికారంలోకి వస్తె తెలంగాణ పూర్తిగా అధోగతి పాలు అవుతుందని అన్నారు. బంగారు తెలంగాణ అని చెప్పి? మద్యం ఏరులై పారిస్తున్నారని తెలిపారు. మెజారిటీ మంత్రిత్వ శాఖలు కల్వకుంట్ల కుటుంబం చేతిలో ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ కల్వకుంట్ల డైనింగ్ టేబుల్ మీద నిర్ణయించ బడుతుందని అన్నారు. కల్వకుంట్ల కుటుంబం వేల కోట్లు దోపిడీ చేసింది, అక్రమంగా సంపాదించిందని అన్నారు. ఏ వ్యాపారం చేసిన ఆ కుటుంబానికి 30 శాతం వాటా ఇవ్వాల్సిందే అని అన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వడం లేదని, విశ్వవిద్యాలయాలు నీరుగారి పోయాయని, ఉద్యోగ భర్తీ లేదని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు రెండేనని, ఏ మాత్రం తేడా లేదన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేసిన బీఆర్ఎస్ కి వేసినట్టేనని.. ఈ రెండు పార్టీ లకి ఓటు వేస్తే మజ్లిస్ కు వేసినట్టే అన్నారు. స్టీరింగ్ మజ్లిస్ పార్టీ చేతిలోనే ఉంటుందని కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

# నిర్లక్ష్యానికి నిదర్శనం



పత్తికొండ- ప్రభాత సూర్యుడు

పత్తికొండ మండలంలో పత్తికొండ నుండి ఆదోని వెళ్లే రహదారి కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. పలుచోట్ల ప్రధాన రహదారులు గుంటలమయంగా మారి ప్రజలకు ప్రాణాపాయస్థితికి చేరుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదనేది వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ కాలయాపన అధికారుల నిర్లక్ష్యం వల్ల పత్తికొండ నుండి ఆదోని కు వాహనాల రాక పోకలు ఇబ్బందికరంగా రాకపోకలు సాగిస్తున్నారు ఇది పత్తికొండ పట్టణం శ్రీరామ హాస్పిటల్ దగ్గర్లో నిర్మాణం పక్కన బ్రిడ్జి రంధ్రం పడి కడ్డీలు తేలాయి దీంతో రోడ్డు కాంట్రాక్టర్లు నాణ్యతలేని రోడ్లు వేయకపోవడంతో ఆ మార్గము గుండా వెళుతున్న వాహనాలు రోడ్డు పక్కనుండి వెళ్తే మట్టిలో ఇరుక్కుపోయి ఇబ్బందులు పడుతున్నారు.

# కుత్బుల్లాపూర్‌లో జెండా వందనం

**కుత్బుల్లాపూర్-ప్రభాత సూర్యుడు :**

కుత్బుల్లాపూర్ సమీపంలోని నారాయణ స్కూల్ సుచిత్ర బ్రాంచ్లో జెండా వందనం వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమాన్ని ఉద్దేశించి బ్రాంచ్ ప్రిన్సిపల్ జే హేమలత మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలమే ఈ కార్యక్రమానికి మూల కారణమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పురుషోత్తం రెడ్డి పాఠశాల డీన్ ప్రకాష్ గౌడ్ ఏవో చంద్రశేఖర్ పిఈటి శేఖర్ కోఆర్డినేటర్ అంబిక, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.






# జేఎన్టీయూ పరిధిలో కొత్త కాలేజీలు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణలో మరో రెండు జేఎన్‌టీయూ కాలేజీలు ఏర్పాటుకానున్నాయి. ఖమ్మం జిల్లాలోని పాలేరు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్‌లో జేఎన్‌టీయూ కాలేజీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తెలిపింది. బీటెక్‌లో మొత్తం అయిదు కోర్సులతో ఆయా ప్రాంతాల్లో జేఎన్‌టీయూ కాలేజీలు ఏర్పాటు చేస్తూ ఈ మేరకు ఆగస్టు 14న అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఒక్కో కోర్సులో 60 సీట్లతో కాలేజీల ఏర్పాటుకు అవకాశం కల్పించింది.ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా ఆయా కళాశాలల్లో.. సీఎస్ఈ, డేటా సైన్స్, ఈసీఈ, ఈఈఈ, మెకానికల్ కోర్సులతో కొత్త జేఎన్‌టీయూ కాలేజీలు ఏర్పాటు కానున్నాయి. ఈ విద్యా సంవత్సరం నుంచే పాలేరు, మహబూబాబాద్ జేఎన్టీయూల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. తెలంగాణలో పీజీ డెంటల్ (ఎండీఎస్) కోర్సుల్లో మేనేజ్‌మెంట్ కోటాలో ప్రవేశాలకుగాను కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆగస్టు 8న నోటిఫికేషన్ విడుదల చేసింది. జాతీయస్థాయి అర్హత పరీక్ష నీట్-ఎండీఎస్-2023 అర్హత సాధించిన అభ్యర్థులు పీజీ ఎండీఎస్ డిగ్రీ సీట్లకు నమోదు చేసుకోవడానికి అర్హులు. అభ్యర్థులు ఆగస్టు 9న ఉదయం 8 గంటల నుంచి 16న సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. నీట్ పీజీ మేనేజ్‌మెంట్ కోటా ప్రవేశాలకు కోరు అభ్యర్థులు నిర్దేశిత దరఖాస్తు పూర్తిచేయడంతో పాటు సంబంధిత సర్టిఫికెట్లను స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. తెలంగాణలో రెండు విడతల ఎంసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ ఆగస్టు 2తో ముగిసిన సంగతి తెలిసిందే.

ఆగస్టు 4 నుంచి చివరివిడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభంకానుంది. ఆ తర్వాత ఆగస్టు 17 నుంచి ప్రత్యేక కౌన్సెలింగ్ మొదలు కానుంది. ఈ కౌన్సెలింగ్ ద్వారా ఇంటర్ ఎంపీసీ విద్యార్థులు బీఫార్మసీ, ఫార్మా-డి కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. ఈసారి చివరి విడత తర్వాత ప్రత్యేక విడత కౌన్సెలింగ్‌లో అవకాశం ఇచ్చేలా మార్పు చేశారు. నీట్ యూజీ-2023 రౌండ్ 2 సీట్ మ్యాట్రిక్స్ వివరాలను మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ విడుదల చేసింది. మొదటి విడతలో సీట్లు పొంద లేకపోయిన విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్‌లో పీడీఎఫ్ ఫార్మాట్‌లో అందుబాటులో ఉన్న సీట్ల ఖాళీల వివరాలను చూసుకోవచ్చు.

మొదటి విడత కౌన్సెలింగ్ తర్వాత అదనంగా 500 కొత్త సీట్లను రెండో రౌండ్‌లో కౌన్సె లింగ్‌కు జతచేశారు. రెండో రౌండ్ కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆగస్టు 14తో ముగియనుంది. రిజిస్ట్రేషన్ పూర్తయినవారు ఆగస్టు 15 వరకు ఆప్షన్ల నమోదు, లాకింగ్ ఉంటుంది. ఆగస్టు 16, 17 తేదీల్లో సీట్ల కేటా యింపు ప్రక్రియను చేపట్టి, ఆగస్టు 18న సీట్లను కేటాయిస్తారు. అభ్యర్థులు ఆగస్టు 19న పోర్టల్ ద్వారా డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. సీట్లు పొందినవారు ఆగస్టు 20 నుంచి ఆగస్టు 28 వరకు సంబంధిత కళాశాలల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

# అమ్మకానికి మరిన్ని భూములు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

హైదరాబాద్ శివారులో హెచ్‌ఎండీఏ నిర్వహిస్తున్న ఈ - వేలాల్లో భూముల ధరలు ఊహించని ధరలు పలుకుతున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో చోట ఈ - వేలానికి హెచ్‌ఎండీఏ నోటిఫికేషన్ విడుదల చేసింది. రంగారెడ్డి జిల్లా మోకిలా ఫేజ్- 2 భూ వేలానికి హెచ్‌ఎండీఏ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. మోకిలా వద్ద సుమారు 300 ప్లాట్ల అమ్మకానికి నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ 300 ప్లాట్లలో 98,975 గజాలను ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది. ఈ లేఔట్‌లో 300 నుంచి 500 గజాల ప్లాట్స్‌ను అందుబాటులో ఉంచింది. ఆగస్ట్ 21వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించింది. రూ.1,180 ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. వేలంలో పాల్గొనే వారు రూ.1 లక్ష చెల్లించాల్సి ఉంటుంది. ఒక్కో చదరపు గజానికి రూ.25 వేల రూపాయలు అప్సెట్ ధరగా నిర్ణయించారు. మోకిలా ఫేస్ - 1లో గజానికి అత్యధిక ధర రూ.1.05 లక్షలు కాగా, అత్యల్పంగా రూ.72 వేలుగా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఫేజ్ - 1లో ప్రభుత్వానికి యావరేజ్ గా ఒక్కో గజంపై రూ.80,397 ఆదాయం వచ్చింది. ఇప్పుడు 98,975 గజాలకు గానూ సుమారు రూ.800 కోట్లు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పేదల భూములను బీఆర్ఎస్ వ్యాపారులకు కట్టబెడుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు. కోకాపేటలోని ఏకంగా 11 ఎకరాల భూమిని బీఆర్ఎస్ పార్టీకి ఇచ్చింది నిజమా కాదా అని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ తో పాటు కాంగ్రెస్ కూడా కుమ్మక్కై వందల కోట్ల విలువైన భూములను ఆక్రమించుకున్నారని ఆయన ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో తమ రాజకీయ పనుల్లో అవసరమయ్యే డబ్బులు కోసం ఇప్పటి నుంచే భూములను సమకూర్చుకుని.. అనంతరం వాటిని అమ్మి ఆ డబ్బులను ఎన్నికల టైమ్ లో ఉపయోగిస్తారని ఆయన మండిపడ్డారు.

ముఖ్యమైన తేదీలు

**ఆగస్టు 17- ప్రీ బిడ్డింగ్ మీటింగ్(లేఅవుట్ వద్ద)**

**ఆగస్టు 21 - రిజిస్ట్రేషన్, అమౌంట్ డిపాజిట్ కు చివరి తేదీ**

**ఆగస్టు 23 - ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 వరకు 30 ప్లాట్లు ఈ-వేలం, ఆగస్టు 24 - మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 వరకు 30 ప్లాట్లు ఈ-వేలం**

ఆగస్టు 25, 28, 29 తేదీల్లో- రెండు సెషన్లలో రోజుకు 60 **ప్లాట్లు చొప్పున ఈ-వేలం**

**మూడు జిల్లాల పరిధిలో స్థలాల విక్రయాలు**

హైదరాబాద్ పరిధిలో మరోసారి భూముల ఈ-వేలానికి హెచ్‌ఎండీఏ రంగం సిద్ధం చేసింది. రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్ గిరి, సంగారెడ్డి జిల్లాల్లో భూముల అమ్మకానికి ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది. రంగారెడ్డిలోని బైరాగిగూడ, మంచిరేవుల, పీరంచెరువు, కోకాపేట, నల్లగండ్ల, బుద్వేల్, చందానగర్ లో హెచ్‌ఎండీఏ స్థలాలు విక్రయించనున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరిలోని బాచుపల్లి, బౌరంపేట, చెంగిచెర్ల, సూరారం, సంగారెడ్డిలో వెలిమల, నందిగామ, అమీన్‌పూర్,రామేశ్వరం బండ, పతిఘనపూర్, కిష్టారెడ్డిపేట ప్రాంతాల్లోని స్థలాలు విక్రయించనున్నారు. ఈ ప్రాంతాల్లో రామేశ్వరం బండ, నందిగామలో చదరపు గజానికి కనీస ధర రూ.12వేలు, కోకాపేట, నల్లగండ్లలో గరిష్ఠంగా రూ.65 వేలుగా నిర్ణయించారు. ఈ ప్రాంతాల్లో ప్లాట్ల విస్తీర్ణం 302 చదరపు గజాల నుంచి 8,591 చదరపు గజాల వరకు ఉన్నాయి. ఈ-వేలంలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని హెచ్‌ఎండీఏ తెలిపింది. రిజిస్ట్రేషన్ కు చివరి తేదీ ఆగస్టు 16 కాగా, ఈ నెల 18 నుంచి ఈ-వేలం నిర్వహించనున్నారు.

బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ రెండు పార్టీలకు ఇచ్చిన భూమి పట్టాలను రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు. దీని వల్ల వ్యవస్థ కూలిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని కోసమేనా కేసీఆర్ 80 వేల పుస్తకాలు చదివింది అంటూ ఆయన ఎద్దేవా చేశారు. పేదప్రజలకు ఇళ్లు కట్టడానికి స్థలం కనిపించదు కానీ.. పెద్ద వ్యాపారులకు అమ్ముకునేందుకు మాత్రం స్థలాలు కనిపిస్తున్నాయా అంటూ ప్రశ్నించారు. ముందు తరాల వారికి చెందాల్సిన, ఉపయోగపడాల్సిన భూములను అమ్మడం అనేది సరైన నిర్ణయం కాదని ఆయన అన్నారు. ప్రజల కోసం సైన్స్ సిటీని నిర్మించడానికి భూమి ఇవ్వమంటే ఇవ్వని కేసీఆర్ .. కాంగ్రెస్ కార్యాలయం కోసం మాత్రం 10 ఎకరాల భూమిని ఇచ్చారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో రాజశేఖర్ రెడ్డి భూములు అమ్మితే కేటీఆర్ వ్యతిరేకించారని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు మాత్రం అధికారంలోకి రాగానే వీరే భూములు అమ్మడం మొదలు పెట్టారని విమర్శించారు.

# దేశ సేవకు పునరంకితం కావాలి

## జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

జగిత్యాల - ప్రభాత సూర్యుడు

ప్రతి ఒక్కరూ దేశ సేవకు పునరంకితం కావాలని జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆన్నారు..మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఎస్పీ భాస్కర్ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ జాతీయ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది, ప్రజలందరికీ, అధికారులకు, సిబ్బందికి ముందుగా 76వ స్వాతంత్ర దినోత్సవం శు భాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఒక్కరూ దేశసేవకు పునరంకితం కావాలన్నారు. స్వాతంత్ర పోరాటాన్ని గుర్తు చేసుకోవడం, భారతదేశానికి స్వేచ్ఛ కల్పించిన త్యాగధనులను స్మరించుకోడం మనందరి బాధ్యత అన్నారు. పోలీసు అధికారులు జాతి సమగ్రత, సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు. ఎందరో మహానుభావులు త్యాగఫలమే ఈరోజు మనందరం స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. మహానుభావుల త్యాగాలను నిరంతరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆదనపు ఎస్పీ ప్రభాకర్ రావు,డిఎస్పి లు వెంకటస్వామి, రవీంద్ర రెడ్డి , రవీంద్ర కుమార్, రఘు చందర్,ఏవో అమర్నాథ్, ఎస్బీ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ,రిజర్వు ఇన్స్పెక్టర్లు,రామకృష్ణ, జానీ మియా, వేణు,రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ లు,డీపీవో కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మహనీయుల త్యాగాల ఫలితమే స్వతంత్రం

## ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

కోరుట్ల- ప్రభాత సూర్యుడు

ఎందరో మహోన్నతుల త్యాగాల ఫలితమే భారతదేశ స్వాతంత్ర్యమని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. మంగళవారం 75వ దేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా త్యాగధనుల చిత్రపటాలకు పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను తృణపాయంగా వదిలి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన త్యాగధనులను దేశ ప్రజలంతా స్మరించుకోవాలన్నారు.మహ్మాతుని మరో జన్మ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ని , తెలంగాణ రాష్ట్ర కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ ప్రజల ఆకాంక్షనే నేరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్ దన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రమంతా సుభిక్షంగా విరాజిల్లుతుందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని తరహా తెలంగాణ ప్రజాహిత సంక్షేమ పథకాలు రూపొందించి విజయవంతంగా అమలవుతున్నయన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంతర అవిశ్రమంగా తెలంగాణాభివృద్ధికి కృషి చేస్తున్నారని ,త్వరలోనే బంగారు తెలంగాణ రాష్ట్రంఆవిష్కతమవుతుందని కేసీఆర్‌నేతృత్వంలో బంగారు తెలంగాణ నిర్మాణంలో మనమందరం భాగస్వాములవుదామన్నారు. ఈ కార్యక్రమంలో అన్నం లావణ్య -అనిల్ , వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, ఎంపీపీ తోట నారాయణ, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చిటి వెంకట్రావు, కౌన్సిలర్లు జింధం లక్ష్మీనారాయణ, సంఘ లింగం,మోర్తాడ్ లక్ష్మీనారాయణ, అన్వర్, ఆడపు కమల -మధు, కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ ఫాయిమ్, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215